# సుమతి

* బులుసు సుబ్రహ్మణ్యశాస్త్రి *

అందగత్తె......

"అవును ఆ అమ్మాయి అందగత్తె... ఆమె సోయగం వెన్నెలకాంతిని నిరసింప చేస్తుంది...అయితేనేం ఆమెలో చిన్న మచ్చవుంది...—"

ఇది సమాజంలోని వ్యక్తుల అభిప్రాయం...—

కాని చంద్రునిలోని మచ్చ... సూర్యునిలోని తాపం... కుళ్లు ప్రకృతి... వికృతి వారికి కనుపించదు. అంటే చూడలేని గుడ్డివారని నా అభిప్రాయం గాదు... వారిలో స్వార్థమే...అసలు...ఆలోచిస్తే మనకు గోచరించేది సుమతిలోని ఆ విధవత్వం తప్ప మరేమీ కనుపించదు...

రఘుపతిరావు సరియైనవాణ్ని చూచి పెళ్లి చేసేడు. భాగ్యభోగ్యములు అనుభవిస్తుందని, మానవజీవితానందమును హాయిగా తన ఇష్టంవచ్చినట్లు త్రిప్పుకుని సంతోషిస్తుందని ఆలోచించే విశ్వనాధ్‌కు సుమతిని వివాహం చేసేడు...

అయితే యేం లాభం...???

విశ్వనాధ్ బి.ఏ. చదువుతూనే తన జ్ఞాపకచిహ్నంగా ఒక అబ్బాయిని వదలి యీ లోకసంబంధం పూర్తిగా వదలుకుని పరలోకపట్టా గ్రహించేడు...—

దానితో సుమతి విధవయైంది. జీవితంలో సుఖం అనుభవిద్దామని... సమాజంలో గౌరవస్థానం ఆక్రమించుకుందామని...తల్లిదండ్రుల ఖ్యాతిని నిలుపుదామని...అనుకున్న సుమతి యీనాడు విధవయై సంఘం యెదుట నిలబడింది...—

ఆమెలో నిబిడీకృతమైన ఊహలు అంతర్ధానమైపోయేయి. ఇప్పుడు ఆమె సంఘానికే వెగటు అయిపోయింది...—

ఇంట్లో...—

తల్లి ఆమె నిస్త్రాణజీవితంలో హాలాహలం చిలకరిస్తూ ... దరిద్రురాలు...లేకపోతే పండువంటి మొగుణ్ణి పొట్టపెట్టుకుంటుంది...

ఇంతకీ దీనికి అనుభవించే యోగం లేదు...! అంటూ వచ్చిపోయే అమ్మలక్కలతో కన్నీళ్ళు కారుస్తూ ప్రలాపిస్తూ వుంటుంది...—

ఇది ప్రేమా?...లేక మూర్ఖత్వమా???

బయట...—

సమాజవ్యక్తులు ఆమె జీవితమే నిరర్థకమైనదనీ...మరి అది బాగుపడదనీ... అంచేత ఆమె తనజీవితాన్ని కేవలం పుణ్యకర్మలతో సంతృప్తిపెట్టాలనీ అంటూ ప్రచారం సాగిస్తుంది...—

ఇది కేవలం తమ పొట్టలు నింపుకోవడానికే కాదా...???

సంస్కర్తలు...—

"జీవితబావుటా అవిచ్ఛిన్నంగా ఎగరాలంటే ఆమె తిరిగి పునర్వివాహం చేసుకోవాలి. అప్పుడే ఆమెజీవితం ఆనందమయమవుతుంది. లేనినాడు ఆమెజీవితం అడవికాచిన వెన్నెలవలె నిరర్థకమే..."

అంటూ ప్రచారిస్తుంది...

ఇది కేవలం గొప్పకికాదూ...???

కుర్రకుంకలూ...

"ఫలానా మిలిటరీవానితో ఫలానా అమ్మాయికి సంబంధంవుంది." అంటూ గోడమీద ... బల్లలమీద ... పేపర్లపైన తెగవ్రాసి పారేస్తున్నారు...వారియొక్క ప్రేమను వేరుచేయగలరా?

ఇన్నివిధాలుగా ఈలోకంలోని వ్యక్తులు యెన్నిన్ని కష్టాలుపెట్టినా ఆమెమాత్రం?? తనలో నిర్మలత్వం, అవమార్గమునకుగాని...దుష్ప్రవర్తనకుగానీ సంకుచితాభిమానమునకుగాని తావునీయకుండా అతిజాగ్రత్తగా కాలక్షేపం జేస్తున్నారు.

ఇప్పటికైనా ఈపాడులోకంగాని, అందులో నీచులుగాని గ్రహిస్తారా???




బిటా కేఫిన్ (తలనొప్పి బిళ్ళలు)

తలనొప్పి, పంటినొప్పి, కాళ్లనొప్పి, నిద్రలేకుండుట, కీళ్ళనొప్పులు మలేరియా, స్త్రీల బహిష్టునొప్పులు, అలసట వగైరా అన్నిటికి గ్యారంటీగా పనిచేయును.

వాడుకొనువిధము పొట్లములోనుండును. పొట్లం 3 బిళ్ళలు 1 అణా

బీటాలాక్సు (చాక్లెట్ భేది బిళ్ళలు)

సుఖవిరేచనౌషధము

ఇది చాక్లెట్ భేది బిళ్ళలు. సుఖవిరేచనము కలిగించి మలబద్ధకమును పోగొట్టి మంచి జీర్ణశక్తి నిచ్చును.

అన్నిచోట్ల దొరకును. పొట్లం 2 బిళ్ళలు 1 అణా.




స్టాకిస్టులు:— దాదా అండ్ కంపెనీ, పి. టి. మద్రాస్.

తయారుచేయువారు:

Bombay Tablet Manufacturing Co., Post Box No. 2092, BOMBAY 2.